## స్థానిక సమరానికి

# కాంగ్రెస్ సై

- అశ్వారావుపేటలో సత్తా చాటాలని పార్టీ పిలుపు
- గండుగులపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం;
- కష్టపడిన కార్యకర్తలను విస్మరించొద్దు: జిల్లా అధ్యక్షుడు



6 లో



## భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ పదవి గిరిజనులకే ఇవ్వాలి

- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

5 లో

DD9 వార్త

తెలుగు దినపత్రిక

సోమవారం, అక్టోబర్ 06, 2025




# ఆగేనా.. సాగేనా!

## అభ్యర్థుల్లో టెన్షన్..టెన్షన్!

- కోర్ట్ విచారణ నేపథ్యంలో ఉత్కంఠ
- నేడు, ఎనిమిదిన తుది విచారణ
- అందరి చూపు హైకోర్టు వైపు
- ఎన్నికలకు సిద్ధమైన నేతలు, ఎన్నికల సంఘం అధికారులు
- స్థానిక ఎన్నికలు జరిపేందుకు సర్వం సిద్ధం
- 42% రిజర్వేషన్ అమలు కానుందా.. లేదా అని సర్వత్రా ఉత్కంఠ
- రిజర్వేషన్ 50% మించకూడదనే నిబంధనలు
- కోర్టు తీర్పు కోసం ఎదురుచూపులు
- ఒకే అంటే ఎన్నికలు.. లేదంటే మళ్లీ వాయిదా..

తెలంగాణలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో టెన్షన్ టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే విడుదలైననోటిఫికేషన్ ఆధారంగా ఉన్న రిజర్వేషన్ అభ్యర్థులను సిద్ధం చేసిన నాయకులు.. నేడు 8న వెలువడే తీర్పు కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కోర్టు ఇచ్చే తీర్పే కీలకంగా మారానుంది.. కోర్టు ఒకే అంటే ఎన్నికలు లేదంటే వాయిదా పేడా అవకాశాలు లేకపోలేదు.. రాకరాక వచ్చిన 42 శాతం రిజర్వేషన్ అవకాశం ఎక్కడ చేజారుతుందోనని కొందరు నేతల్లో ఆందోళన నెలకొంది.. ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోవడంతో అటు అభ్యర్థులు ఇటు నాయకులు అయోమయంలో ఉన్నారు. ఇప్పటికే ఆయా జిల్లాల యంత్రాంగం ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నం అయ్యింది.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. సమయం తక్కువగా ఉండడంతో అభ్యర్థులు మాత్రం కొంత టెన్షన్ కి గురవుతున్నాట్లు తెలుస్తోంది.. ప్రభుత్వం మాత్రం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది..

-డిడి9 వార్త, హైదరాబాద్



2 లో



## 'ప్రజావాణి'

# రద్దు

- ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో కార్యక్రమం
- జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలకు సంబంధించిన విధుల్లో నిమగ్నమైన అధికారులు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

6 లో



అందుబాటులో ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు

## దుర్గాదేవి విగ్రహాల

# నిమజ్జనం ప్రశాంతం


- ఇతర రాష్ట్రాల నుంచి బద్రాచలంకు విగ్రహాలు
- ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు
- పర్యవేక్షిస్తున్న రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు
- సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట

4 లో

## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

- ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి
- అశ్వాపురం మండలంలో విషాదం

6 లో





# ఆగేనా.. సాగేనా!

## అభ్యర్థుల్లో టెన్షన్..టెన్షన్!



- కోర్ట్ విచారణ నేపథ్యంలో ఉత్కంఠ
- నేడు, ఎనిమిదిన తుది విచారణ
- అందరి చూపు హైకోర్టు వైపు
- ఎన్నికలకు సిద్ధమైన నేతలు, ఎన్నికల సంఘం అధికారులు
- స్థానిక ఎన్నికలు జరిపేందుకు సర్వం సిద్ధం
- **42%** రిజర్వేషన్ అమలు కానుందా.. లేదా అని సర్వత్రా ఉత్కంఠ
- రిజర్వేషన్ **50%** మించకూడదనే నిబంధనలు
- కోర్టు తీర్పు కోసం ఎదురుచూపులు
- ఒకే అంటే ఎన్నికలు.. లేదంటే మళ్లీ వాయిదా

**డిడి9 వార్త, హైదరాబాద్:** తెలంగాణ రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న చర్చ కంటే, వాటిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలవుతుందా లేదా అన్న సందేహమే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం గట్టి పట్టుదలతో ఉన్నప్పటికీ, కోర్టుల తీర్పులే చివరికి ఆటను మలుపుతిప్పే అవకాశం ఉంది. ఇప్పటికే పలు పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పెండింగ్‌లో ఉండగా, వచ్చే రోజుల్లో వాటిపై విచారణ జరగనుంది. ఈ తీర్పుల ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం తన వ్యూహాన్ని అమలు చేయబోతోంది.ప్రభుత్వం గతంలో అసెంబ్లీ ఆమోదంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించింది. అనంతరం జీవో రూపంలో ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని ముందడుగు వేసింది. అయితే ఆ జీవోను సవాలు చేస్తూ కొన్ని పిటిషన్లు హైకోర్టులో దాఖలయ్యాయి. కోర్టు ఈ దశలో “బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా జీవో ఎలా జారీ చేశారు?” అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇదే ఇప్పుడు కొత్త చిక్కులకు కారణమైంది.



### నేడు సుప్రీంకోర్టులో, 8న హైకోర్టులో విచారణ...

ప్రభుత్వం తరపున న్యాయవాదులు రిజర్వేషన్ పెంపు వెనుక ఉన్న ఉద్దేశ్యాలను వివరించగా, కోర్టు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించింది. పిటిషన్లు ఇప్పటికే దాఖలైనందున, వాటి మీద మెరిట్ ఆధారంగా విచారణ చేస్తామని స్పష్టంచేసింది. దీనితో, అక్టోబర్ 8న జరిగే హైకోర్టు విచారణలో ఎలాంటి తీర్పు వస్తుందన్నదానిపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. మరోవైపు, అక్టోబర్ 6న సుప్రీంకోర్టులో కూడా ఈ అంశం విచారణకు రానుంది. రెండు కోర్టుల్లోనూ అనుకూల తీర్పులు వస్తే ప్రభుత్వ నిర్ణయానికి పెద్ద బలం లభిస్తుంది. కానీ ప్రతికూల తీర్పులు వస్తే మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోవచ్చు. అటువంటి సందర్భంలో ప్రభుత్వం వేరే ఆలోచనలో వెళ్లే దిశగా ఆలోచనలు ఉన్నట్లు అందుకు సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. కోర్టులు రిజర్వేషన్ పెంపును నిలిపివేస్తే, పాత రిజర్వేషన్ విధానం ప్రకారం ఎన్నికలను నిర్వహించడానికి పీఆర్ శాఖ ఇప్పటికే సన్నాహాలు చేస్తోంది. అంటే 50 శాతం లోపల రిజర్వేషన్లు ఉండేలా, గతంలో అమలైనట్టుగా ఎస్సీలకు, ఎస్టీలకు తగిన శాతం కేటాయించి, బీసీలకు 23 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఇది జరుగుతుందన్న అనుమానంతోనే ఎన్నికల ప్రక్రియను ప్రభుత్వం వారం రోజులపాటు వెనక్కి నెట్టే ఆలోచనలో ఉంది. ఇప్పటికే అసెంబ్లీ ఓటర్ల జాబితాలను ఆధారంగా తీసుకుని, గ్రామపంచాయతీల వార్డుల వారీగా ఓటర్ల జాబితాలు, ఫొటోలతో కూడిన బూత్ లెవల్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాబట్టి తీర్పు వచ్చిన వెంటనే కొత్త షెడ్యూల్ ప్రకటించడానికి ఎలాంటి అవరోధం ఉండదు. మొదటగా అక్టోబర్ 9న విడుదల కావలసిన నోటిఫికేషన్‌ను 16నికి మార్చే అవకాశం ఉంది. పోలింగ్ కూడా 23 నుంచి 30కి వాయిదా పడే అవకాశం ఉంది. ఇలా అన్ని విడతల ఎన్నికల షెడ్యూల్‌ను వారం రోజుల పాటు వెనక్కి నెడుతూ, నవంబర్ 11కు బదులుగా 18న చివరి దశ పూర్తిచేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం . అయితే మరో మార్గం కూడా అధికారపార్టీ వర్గాల్లో చర్చకు వస్తోంది. అదేమిటంటే, అసెంబ్లీ ఆమోదం పొందిన బిల్లుపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయం వచ్చే వరకు వేచి చూడాలా లేదా అన్నది. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, గవర్నర్ లేదా రాష్ట్రపతి మూడు నెలల్లోగా బిల్లులపై తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలి. తీసుకోకపోతే అవి ఆమోదం పొందినట్టే. ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లు మరో 25 రోజుల్లో 90 రోజుల గడువును చేరుకుంటుంది. అప్పటివరకు ప్రభుత్వం వేచి చూసి, గవర్నర్ లేదా రాష్ట్రపతి నుంచి వచ్చే నిర్ణయం ఆధారంగా ముందుకు వెళ్లే అవకాశం ఉందని కూడా చర్చ సాగుతోంది. అయితే ఈ మార్గం ఎంచుకుంటే ఎన్నికలు ఇంకా నెల రోజులు వాయిదా పడే ప్రమాదం ఉంది. రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఎన్నికల మూడ్‌లోకి వెళ్ళిపోయిన ఈ సమయంలో ఇంత పెద్ద విరామం ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా లేదా అన్నదానిపై కూడా అనుమానాలు ఉన్నాయి. ప్రభుత్వానికి ఒకవైపు న్యాయపరమైన సవాళ్లు, మరోవైపు రాజకీయ ఒత్తిడులు రెండూ పెరుగుతున్నాయి. బీసీ ఓటర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించినా, కోర్టుల తీర్పులే చివరికి కీలకంగా మారబోతున్నాయి. ప్రతికూల తీర్పు వస్తే ఎన్నికలు వారం ఆలస్యమవుతాయి. అనుకూల తీర్పు వస్తే 42 శాతం రిజర్వేషన్ అమల్లోకి వస్తుంది. మొత్తానికి, తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు, ఎలా జరుగుతాయన్నది ఇప్పుడు కోర్టుల తీర్పులపైనే ఆధారపడి ఉంది. ప్రభుత్వానికి వ్యూహం సిద్ధంగా ఉంది. కానీ తుది నిర్ణయం మాత్రం హైకోర్టు, సుప్రీంకోర్టుల చేతిలోనే ఉంది.

# ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి...



- బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి
- కాంగ్రెస్ బాకీపడ్డ హామీలపై ఇంటింటికి అవగాహన కల్పించాలే..
- 6 గ్యారంటీల మోసాన్ని 420 హామీలను ప్రజలకు వివరించాలి...
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి..
- కాంగ్రెస్ పార్టీని నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవు
- అధికారం కోసం కాదు ప్రజల కోసమే పోరాటం చేస్తం...



మంగపేట,అక్టోబర్05(డీడీ9వార్త)

ఆరు గ్యారంటీలు 420 హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి & మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి కోరారు. ఈ మేరకు ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి& మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరై స్థానిక సంస్థల ఎన్నికల పై మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. 22నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55వేలు, వృద్ధులు వితంతులు,బీడి కార్మికులకు 44వేలు, దివ్యాంగులకు 44వేలు, ఆడబిడ్డలకు తులం బంగారం, చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు, ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆమె తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76వేలు, రుణమాఫీ 80శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు. రైతు కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద 88వేలు, విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5లక్షలు, ఉచితబస్సుతో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24వేలు బాకీ ఉన్నట్లు వివరించారు. 200యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని, ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కట్టించలేదన్నారు. ఉద్యమకారులను మభ్యపెట్టిండ్లు 250చదరపు గజాల ఇంటి స్థలం 5లక్షలు ఇస్తమని మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే కాదు ప్రజాస్వామ్యం తెలిసిన వాళ్లు ఓట్లు వస్తే నోట్ల సంచులు, పథకాలను చూపి వాటిని అమలు చేయకుండా మోసం చేసే వాళ్ల గురించి సమాజానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే తప్ప వెలుగులు ఉండవని, 78ఏండ్లలో 50ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఇప్పటికి చీకట్లోనే ఉంచిందన్నారు. మనం అధికారం కోసం కాదు ప్రజల కోసమే పని చేస్తున్నామని అధికారంలో ఉంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిండం జరిగిందని అధికారంలో లేకపోతే ప్రతిపక్షంలో ఉంటూ ప్రభుత్వం మెడలు వచ్చి పనులు చేయించామని పార్టీ కార్యకర్త ఒక్క క్షణం కూడా అలసత్వం చేయకుండా కాంగ్రెస్ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని బడే నాగజ్యోతి పిలుపునిచ్చారు. అదేవిధంగా పోరిక గోవింద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమిష్టి కృషితో పనిచేసి మన నాయకులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. ప్రజల్లోకి కాంగ్రెస్ గ్యారంటీ కార్డులను పంపిణీ చేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోరిక పోమ నాయక్, సకినాల భవాని, అజ్మీర ధర్మమ్ సింగ్, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, మాజీ ఎంపీపీ భూక్య మురళి, వేల్పూరి సత్యం, కవ్వంపల్లి బాబు,వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, పోరిక విజయరామ్ నాయక్, భూక్య జంపన్న, గొర్రె సమ్మయ్య, దాసరి రమేష్, దేవర నేని స్వామి రావు,మసిపెద్ది సత్యనారాయణ రావు, గండి కుమార్, ఉయ్యాల భద్రయ్య, బైకాని సాగర్, మోరే రాజన్న, ఆరిందుల కుమార్, బైకాని ఓదెలు, గడ్డమీద భాస్కర్, నేరెళ్ల శంకర్, భూక్య అమర్ సింగ్, మాదం సాగర్, అనుముల సురేష్, లింగంపల్లి రవీందర్రావు, చింత మల్లయ్య, చింత నారాయణ, మాలోత్ రవీందర్, అడ్డూరి రాజు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీటిసి బరిలో ఇండిపెండెంట్ గా పోటీచేయనున్న కోడెల జ్యోతి నరేష్

- ఆదరించండి అభివృద్ధి చూపిస్తా

మంగపేట,అక్టోబర్05(డీడీ9 వార్త)

ములుగు జిల్లా మంగపేట మండలం జనరల్ మహిళ జడ్పీటీసీ స్థానం లో రాజకీయ పార్టీల నాయకులు నేను అంటే నేను అనే పోటా పోటీగా ఉన్నారు మంగపేట మండలంలో నర్సాపూర్ బోర్ గ్రామం నుండి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ వారి సతీమణినీ కోడెల జ్యోతి ఇండిపెండెంట్ గా బరిలో దింపడానికి సిద్ధం అవుతున్నట్లు మండలంలో ఉన్న యూత్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు నరేష్ ప్రజా సేవకుడు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాడు మరియు ప్రజల సమస్యలా గురించి నిత్యం మాట్లాడుతాడు ప్రజలే నాకు ముఖ్యం ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చిన ముందుంటున్నారు ఇలాంటి వ్యక్తినీ నిలపెట్టుకొని అందరం కలసి గెలిపించుకుందాం అని ఆలోచనలో చూస్తున్నారు మంగపేట మండలంలో ఎక్కువగా యువత జడ్పీటీసీకి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నవి ప్రజల నుండి వినికిడి వినిపిస్తుంది ప్రజాసంఘాల నాయకులు మరియు యువత ఎక్కువగా ఉత్సాహంతో మండలంలో ఎవరైతే అభివృద్ధికి ముందుంటారు అభివృద్ధిని చూపిస్తారు అలాంటి వారిని ఈసారి మంగపేటలో చూడాలనుకుంటున్నారు కావున ఈసారి జెడ్పిటిసి ఎలక్షన్లో మంగపేట మండలంలో హై టెన్షన్ మొదలైంది మండలం లో జడ్పిటిసి ఎలక్షన్లు హోరాహోరీగా జరగనున్నాయి అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.





## అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

అశ్వాపురం, అక్టోబర్ 05 (డీడీ9 వార్త):

స్థానిక పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా సామాజిక బాధ్యత నిర్వర్తించడమే లయన్స్ క్లబ్ స్టార్స్ ముఖ్య లక్ష్యమని అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ అధ్యక్షుడు నలగట్ల సత్య ప్రకాష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని కాలువ బజార్ ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 50 మందికి పైగా డయాబెటిస్, బిపి పరీక్షలు నిర్వహించారు. అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్లు కావేరి, సక్కుబాయి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నలగట్ల సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు లయన్స్ క్లబ్ నిర్వహించిన ఈ ఆరోగ్య కార్యక్రమాన్ని అభినందించారు.



## గోదావరిలో దుర్గాదేవి విగ్రహాల

# నిమజ్జనం ప్రశాంతం

- **సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట.**

**భద్రాచలం, అక్టోబర్ 5 డిడి 9 వార్త**

తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకున్న దుర్గాదేవి నవరాత్రుల పూజల అనంతరం, భద్రాచలంలోని గోదావరి నదిలో జరుగుతున్న దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతోందని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే కాక, వివిధ జిల్లాల నుండి మరియు పొరుగు రాష్ట్రాల నుండి కూడా భక్తులు తమ దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి భద్రాచలం వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆదివారం నాడు ఆయన భద్రాచలంలోని గోదావరి కరకట్ట ప్రదేశాలలో నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, భారీ సంఖ్యలో విగ్రహాలు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ అధికారులు, ఐటీసీ మరియు ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ, భక్త మండళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఆయన అభినందించారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న అతి పెద్ద దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులకు ఆయన సూచించారు. క్రేన్ సహాయంతో విగ్రహాలను తీసేటప్పుడు భక్తులు మరియు ప్రజలు దగ్గరకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విగ్రహాలను వారి వాహనాల నుండి తీసి, మెల్లగా గోదావరిలో నిమజ్జనం చేస్తున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా దుర్గాదేవి భక్తమండలి సభ్యులను ఉద్దేశించి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి అతి భారీ విగ్రహాలను కూడా సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు సహకరించాలని కోరారు. అతి ఉత్సాహానికి పోయి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, నిమజ్జనం పూర్తయిన వెంటనే సురక్షితంగా తమ గ్రామాలకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎంవీఐ పుల్లయ్య, ఇరిగేషన్ డీఈలు మధు, వెంకటేశం, జీపీఈఓ శ్రీనివాస్, సీఐ నాగరాజు, ఎన్డీఆర్ఎఫ్, ఐటీసీ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి..

**అక్టోబర్ 05. డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు)**

విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన వెంకటాపురం మండలం లో సంభవించింది. వివరాల్లోకి వెళ్తే పాత్ర పురం గ్రామానికి చెందిన రానిబోయిన నరేష్, s/o బాబు వయసు 30 సంవత్సరాలు ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మంచినీరు తాగడానికి అని ఫ్రిజ్ వద్దకు వెళ్లి ఫ్రిడ్జ్ డోర్ ముట్టుకోగానే విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే 108 కి సమాచారం అందివ్వగా, సిబ్బంది వచ్చి హుటా హుటిన వెంకటాపురం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు.. ఈ సంఘటనపై వెంకటాపురం



పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ అనుకోని సంఘటనతో పాతరాపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి . విద్యుత్ ఘాతంతో మృతి చెందిన నరేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరడం జరిగింది..

## ప్రజాసేవలో అంకితభావం అభ్యర్థులను

# గెలిపించుకుందాం...



- **ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లాలి.....**
- **రానున్న స్థానిక ఎన్నికలలో జెడ్పీటీసీ , ఎంపీటీసీ , సర్పంచ్ అభ్యర్థులను గెలిపొయ్యడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలి.....**
- **ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్.**
- **అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చిన ప్రతీ ఒక్కరూ నిస్వార్థంగా పనిచేసి విజయాలను మంత్రీ సీతక్క గారికి కానుకగా ఇవ్వాలి........**



**తాడ్వాయి, అక్టోబర్ (05డీడీ 9వార్త):** తాడ్వాయి మండలం , నార్లాపూర్ , మేడారం ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలను మంత్రీ సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది ..... ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు , గతంలో ఎన్నడూ లేని విధంగా మన ప్రియతమ నాయకురాలు మంత్రీ వర్యులు సీతక్క మన ములుగు జిల్లా కు వందల కోట్ల రూపాయలు నిధులు పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు , రహదారులు , శాశ్వత పరిష్కారం బ్రిడ్జి నిర్మాణాలను , పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు ఇందిరమ్మ ఇళ్లు , మంజూరు చేస్తూ ఏది ఏమైనా మన కాంగ్రెస్ పార్టీ లోనే అభివృద్ధిని చేసుకుంటున్నాము.దీనికి ప్రధాన కారణం మనకు మంత్రీ సీతక్క గారు అండగా ఉండడం మన గ్రామాలలో క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీలు , సర్పంచులు మనకు ఉన్నట్లయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చు. కష్ట కాలంలోనే కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశాం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అధిష్టానం ఎవ్వరికీ టికెట్ ఇచ్చిన సమన్వయంతో ప్రతీ ఒక్కరూ కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , గౌరవ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు , బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకొల తిరుపతి , ముంద్రాతీ రాజశ్రీ , మాజీ ఎంపీటీసీ బత్తినీ రాజు గౌడ్ , మండల నాయకులు తాండాల శ్రీను , బీసీ సెల్ మండల అధ్యక్షులు యాశదపు మల్లయ్య , కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూశబోయినా రవి కుమార్ , మాజీ సర్పంచులు ఇర్ప సునీల్ దొర , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిరీల వెంకన్న , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి , ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ , సీనియర్ నాయకులు ఎనాగందుల బాపు రెడ్డి , పోలేబోయిన రాంబాబు , కాక కిరణ్ , కట్కూరి భాస్కర్ రెడ్డి , గద్దం నాగభూషణం , తొలెం కృష్ణ దొర , భూశావోయిన పుల్లయ్య , మొక్క శ్రీను , అంబటి రవి , చందా నవీన్ , యువజన నాయకులు మర్రి నరేష్ , గంట సాయి రెడ్డి , మడకం శోభన్ , బోప్ప వినోద్ , నునవత్ శ్రీను , గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి , కోటే నరసింహులు , గడిగా అనీల్ , సిద్ధబోయిన శ్రీను , సీనియర్ నాయకులు , మాజీ ప్రజాప్రతినిధులు , మహిళా నాయకురాలు , అనుబంధ సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని సామాజిక వర్గానికి జడ్పీటీసీ టికెట్ ఇవ్వాలి..

**వెంకటాపురం(నూగురు), డిడి9 వార్త (అక్టోబర్) :**

ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజక వర్గ పరిధిలోని ములుగు జిల్లా వెంకటాపురం మండలం జడ్పీటీసీ టికెట్ ఈసారి ఎస్సీ మహిళాకు కేటాయించడంతో , మండలంలో ఎస్సీ జనాభా పరంగా నేతకాని సామాజిక వర్గం ఎక్కువగా ఉండడం వల్ల జడ్పీటీసీ టికెట్ మా సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరడం జరిగిందని, అలాగే ఎస్సీ వర్గీకరణ తో మా సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని, ఎమ్మెల్యే, ఎంపీ , చివరకు నామినేటెడ్ పోస్టుల్లో కూడా మా సామాజిక వర్గానికి అన్యాయం చేశారని, కనీసం ఎంపీటీసీ , జడ్పీటీసీ టికెట్స్ అయిన మా సామాజిక వర్గానికి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరినట్లు సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి ఈశ్వర్ నేతకాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి రామ కృష్ణ, చల్లూరి పాండురంగ, చల్లూరి గోపాల్, సల్లూరి ఇందు మరియు నేతకాని కులస్తులు పురుషులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### అన్ని ఆధార్ కేంద్రాల్లో సవరించిన ఛార్జీలు

# స్పష్టంగా ప్రదర్శించాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 5 డిడి 9 వార్త**

భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (UIDAI) ఆధార్ సేవలపై సవరించిన కొత్త రుసుములు దేశవ్యాప్తంగా అక్టోబర్ 1వ తేదీ నుండి అమల్లోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రజలకు ఈ మార్పులపై పూర్తి అవగాహన కల్పించే విధంగా ప్రతి ఆధార్ సేవా కేంద్రంలో రుసుముల వివరాలను స్పష్టంగా ప్రతి ప్రదర్శించాలని నిర్వాహకులకు ఆదేశించారు. కలెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం బయోమెట్రిక్ అప్‌డేట్ (ఫింగర్ ప్రింట్, ఐరిస్, ఫోటో) కోసం 5 నుండి 7 ఏళ్ల పిల్లలకు ఒకసారి ఉచితం, 15 నుండి 17 ఏళ్ల వయసు ఉన్న వారికి కూడా ఒకసారి ఉచితం. మిగతా సందర్భాల్లో రూ.125 వసూలు అవుతుంది. డెమోగ్రాఫిక్ అప్‌డేట్ (పేరు, లింగం, జన్మతేదీ, చిరునామా, మొబైల్, ఇమెయిల్ మార్చడం) బయోమెట్రిక్ అప్‌డేట్‌తో కలిపి చేస్తే ఉచితం, వేరుగా చేస్తే రూ.75 వసూలు అవుతుంది. డాక్యుమెంట్ అప్‌డేట్ (పరిచయ ఆధారాలు, చిరునామా రుజువులు సమర్పించడం) myAadhaar




పోర్టల్ ద్వారా చేస్తే ఉచితం, ఎన్‌రోల్మెంట్ సెంటర్ ద్వారా చేస్తే రూ.75 రుసుము ఉంటుంది.ఇంటి వద్ద ఆధార్ నమోదు సేవ (హోమ్ ఎన్‌రోల్మెంట్ సర్వీస్) కోసం రూ.700 చెల్లించవలసి ఉంటుంది. ఒకే చిరునామాకు బహుళ ఆవేదనదారులు ఉంటే, మొదటి వ్యక్తికి రూ.700, మిగతా వారికి తలా రూ.350 వసూలు అవుతుంది. ఆధార్ డౌన్‌లోడ్ చేసి ముద్రించుకునే సేవ కోసం రూ.40 రుసుము చెల్లించాల్సి ఉంటుంది.జిల్లా ప్రజలు ఆధార్ సంబంధిత సేవల కోసం కేవలం అధికారిక ఆధార్ సేవా కేంద్రాలు లేదా గుర్తింపు పొందిన సెంటర్లు మాత్రమే వినియోగించాలనీ, ప్రజల్లో ఎలాంటి అపోహలు లేకుండా సవరించిన రుసుములపై విస్తృత ప్రచారం చేయాలని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు.

# భద్రాచలంలో మూడవ లైన్స్ క్లబ్ 'శ్రీ రామ' ఆవిర్భావం

- **నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**భద్రాచలం అక్టోబర్ 05 ( డిడి 9 వార్త )**

భద్రాచలం పట్టణంలో ప్రజలకు మరింత సేవ అందించాలనే సంకల్పంతో మూడవ లైన్స్ క్లబ్‌గా లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీ రామ ఆదివారం నాడు ఆవిర్భవించింది. తెలంగాణ టూరిజం హోటల్‌లో లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఈ నూతన క్లబ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం ప్రాంతంలో లైనిజం సేవలను విస్తరించాల్సిన ఆవశ్యకతపై సభ్యులు చర్చించి, క్లబ్ ఏర్పాటుకు తీర్మానించారు.

ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన లైన్స్ క్లబ్ భద్రాచలం శ్రీ రామ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చల్లగుండ్ల నాగేశ్వరరావు, కార్యదర్శిగా భూక్య రంజిత్, కోశాధికారిగా జి. భరత్ ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం అక్టోబర్ 11వ తేదీన గవర్నర్ సమక్షం





లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం శ్రీ రామ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులను లైన్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ కురిచేటి శ్రీనివాసరావు, కార్యదర్శి సిద్ధారెడ్డి, మాజీ అధ్యక్షులు చావా లక్ష్మీనారాయణ, హరిచంద్ర నాయక్, సోమశేఖర్, బాల నర్సారెడ్డి, గాదె మాధవరెడ్డి, బి. వెంకటరెడ్డి, లైన్స్ సభ్యులు బిల్లి పెల్లి రంగారెడ్డి, కంభంపాటి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





### భద్రాద్రి కొత్తగూడెం జడ్పీ చైర్మన్ పదవి

# గిరిజనులకే ఇవ్వాల

- **తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్**

**భద్రాచలం అక్టోబర్ 05 డిడి 9 వార్త**

పట్టణంలోని ఒక ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (TAGS) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ, 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో గిరిజనేతర రిజర్వేషన్ అమలు చేయకుండా, ఆ ప్రాంతాల జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను గిరిజనులకు మాత్రమే కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదిలాబాద్, కొమురం భీం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు అధిక గిరిజన జనాభా కలిగి ఉన్నా, ప్రభుత్వ రిజర్వేషన్ విధానంలో గిరిజనులకు అన్యాయం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు అవకాశం ఇచ్చే రొటేషన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, 5వ షెడ్యూల్ చట్టాల ఉల్లంఘన జరిగే విధంగా ఉన్న ఎన్నికల రిజర్వేషన్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని TAGS సంఘం డిమాండ్ చేసింది.కారం పుల్లయ్య మాట్లాడుతూ, “సాంప్రదాయకంగా గిరిజనుల ఆధిపత్యం ఉన్న 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో జిల్లా పరిషత్ స్థానాలను ఇతర కేటగిరీలకు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం” అని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ గిరిజనుల శాతం అధికంగా ఉన్న జిల్లాల్లో జడ్పీ చైర్మన్ స్థానాలను ST రిజర్వేషన్ కింద ఉంచేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఆదివాసీ హక్కులను హరించే ప్రభుత్వ విధానాలను వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్‌తో నిర్వహించిన ఈ సమావేశానికి TAGS జిల్లా అధ్యక్షుడు గౌరీ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మడివి రమేష్, సోయం జోగారావు, పాయం నరసింహారావు, కుంజా శ్రీను, సతీష్, సోడెం ప్రసాద్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సెగ్మెంట్లలో బిఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పని చేయాలి

- **బీఆర్ఎస్ మండల కన్వీనరు ఆకోజు సునీల్**

**భద్రాచలం, అక్టోబరు 5 డిడి9 వార్త**

భద్రాచలంలోని అన్ని ఎంపీటీసీ సెగ్మెంట్లలో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనరు ఆకోజు సునీల్ అన్నారు. భద్రాచలంలో ఆదివారం వివిధ ఎంపీటీసీ సెగ్మెట్ల బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భద్రాచలం జడ్పీ స్థానంను గులాబీ జెండా కైవసం చేసుకోవాలని అన్నారు. అన్ని ఎంపీటీసీ సెగ్మెంట్లలో ప్రచారంను విస్తృతస్థాయిలో చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. త్వరలోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనరు రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానిక సమరానికి కాంగ్రెస్ సై

- **అశ్వారావుపేటలో సత్తా చాటాలని పార్టీ పిలుపు**
- **గండుగులపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశం;**
- **కష్టపడిన కార్యకర్తలను విస్మరించొద్దు: జిల్లా అధ్యక్షుడు**

**అశ్వారావుపేట అక్టోబర్ 05 ( డిడి9 వార్త )**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడానికి సిద్ధమవుతోంది. ఆదివారం దమ్మపేట మండలం గండుగులపల్లిలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ కీలక పిలుపునిచ్చారు. "అశ్వారావుపేట నియోజకవర్గంలో మళ్ళీ సత్తా చాటే సమయం ఆసన్నమైంది" అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను విస్మరించవద్దని ఆయన శాసనసభ్యులకు ప్రత్యేకంగా తెలియజేశారు. శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారు మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఈరోజు అశ్వారావుపేటలో ప్రారంభించబడుతుందని వెల్లడించారు. అభ్యర్థుల ఎంపిక కోసం నియోజకవర్గంలో ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిక ప్రక్రియ గురించి వివరిస్తూ, ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలో స్థానిక శాసనసభ్యుల సిఫార్సులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని ఆదినారాయణ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పోటీ నేతలు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని కోరారు.





## కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

- **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్**

**వెంకటాపురం నూగురు అక్టోబర్ 5 ( డిడి 9 వార్త )**

ఆలూబాక పరిధిలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆదేశాల మేరకు ఆదివారం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో పార్టీ చేసిన సేవలను, అమలు చేసిన పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించడం ద్వారా ప్రజలకు కాంగ్రెస్ పట్ల మరింత విశ్వాసం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, నిస్వార్థ సేవతో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సయ్యద్ హుస్సేన్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూబాక, బోధపురం, తిప్పాపురం గ్రామాలకు చెందిన ప్రధాన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భద్రాద్రి రామాలయం గోశాల, నిత్యనద్నాలకు విరాళం అందజేస్తున్న దంపతులు

- **భద్రాద్రి రామయ్యకు అభిషేకం, స్వర్ణ పుష్పార్చన**

**భద్రాచలం, అక్టోబరు 5 డిడి9 వార్త**


భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ఆదివారంను పురస్కరించుకొని ఆర్జిత సేవలో భాగంగా స్వామి వారికి అభిషేకం, స్వర్ణ పుష్పార్చన భక్తుల సమక్షంలో నిర్వహించారు. సేవల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్యకల్యాణ వేదికలో స్వామి వారి నిత్య కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. కాగా దేవస్థానం నిత్యన్నదాన పథకంకు హైదరాబాద్కు చెందిన టికె శ్వేత దంపతులు రూ.1,01,116లు, గోశాల నిర్వహణకు రూ.75,510 విరాళంగా అందజేశారు.



## పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

- **ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**
- **అశ్వాపురం మండలంలో విషాదం**

**అశ్వాపురం అక్టోబర్ 05 డిడి 9 వార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. అశ్వాపురం మండలం అమెర్ధ కాలనీకి చెందిన కిషోర్ (29) అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. మనస్తాపానికి గురైన కిషోర్ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కిషోర్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు అశ్వాపురం పోలీసులు తెలిపారు.

## జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం 'ప్రజావాణి' రద్దు

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**
- **జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలకు సంబంధించిన విధుల్లో నిమగ్నమైన అధికారులు.**

**కొత్తగూడెం, అక్టోబర్ 05 (డిడి 9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని అక్టోబర్ 06, సోమవారం నాడు రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా జెడ్పీటీసీ మరియు ఎంపీపీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో జిల్లా అధికారులు మరియు సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు కలెక్టర్ స్పష్టం చేశారు.సాధారణంగా ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, దరఖాస్తులను నేరుగా కలెక్టర్‌కు సమర్పించేందుకు ఈ ప్రజావాణి కార్యక్రమం వేదికగా ఉంటుంది. అయితే, రద్దు నేపథ్యంలో, ప్రజలు తమ వినతిపత్రాలు, దరఖాస్తులు మరియు ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్‌వర్డ్ విభాగంలో సమర్పించాలని ఆయన సూచించారు. ఇన్‌వర్డ్ విభాగంలో స్వీకరించబడిన దరఖాస్తులు వెంటనే సంబంధిత ప్రభుత్వ విభాగాలకు పంపబడతాయని కలెక్టర్ పాటిల్ తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.




## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

- **అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**భద్రాచలం, అక్టోబర్ 5, డిడి9 వార్త**

దసరా నవరాత్రుల సందర్భంగా భద్రాచలం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొనడానికి ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారికి ఆలయ ధర్మకర్తల కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి జాస్తి గంగా భారతి గారు, కమిటీ సభ్యులు, ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వెంకట్రావు గారు అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ కనకదుర్గమ్మ తల్లి దయ వల్ల రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు. పూజల అనంతరం భక్తులకు పంపిణీ చేసిన అన్న ప్రసాదాలను ఆయన ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు పండుగ సందర్భంగా ఆలయానికి రావడం పట్ల భక్తులు, ఆలయ కమిటీ హర్షం వ్యక్తం చేశారు.